TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 37 | బుధవారం 3 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




# కర్ణాటకలో సరికొత్త రాజకీయం..

## ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ రేపు(బుధవారం) కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఏర్పాట్లు శరావేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలు పాల్గొన నున్నారు. క్యాబినెట్ విస్తరణ రెండు విడతలుగా జరగనుంది. బుధవారం మొదటి విడత క్యాబినెట్ విస్తరణ ఉంటుంది. డీకే శివకుమార్‌తో పాటు 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.



2 లో..

## రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం

# సహించదు

- సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం
- తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వం
- విజన్-2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు
- రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..
- ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..





సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని తెలిపారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను సీఎం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా తాము అడుగులు వేస్తున్నామని వెల్లడించారు.



## ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులైన సంగతి తెలిసిందే. కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

2



2

## బీజేపీకి తమిళనాడు నేత అన్నామలై రాజీనామా

### 2028 డిసెంబర్‌లో మళ్లీ సీఎంగా

## కేసీఆర్ ప్రమాణ స్వీకారం: కేటీఆర్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో అమరవీరులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఆపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల పాలైందని వ్యాఖ్యానించారు. లివింగ్ లెజెండ్ కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వచ్చాక నోరుందని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

వార్త 2లో

### 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి

## ప్రణాళికపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్,



99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ రామకృష్ణారావు ఈరోజు(మంగళవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ సీవీ ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమం

## ధ్యేయంగా ప్రజాపాలన: మహేశ్ గౌడ్



వార్త 2లో

గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏళ్ల నిరీక్షణ తర్వాత ఎంతోమంది త్యాగధనుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఆవిర్భావం జరిగిందన్నారు.

### మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్

## భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తా: కవిత

2

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాటికి ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు.





2

## నువ్వు పిచ్చివాడివి.. నేను లేకపోతే జైలులో ఉండేవాడివి: నెతన్యాహూపై ట్రంప్ ఆగ్రహం

# కర్ణాటకలో సరికొత్త రాజకీయం..

## ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు?

బెంగళూరు, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ రేపు(బుధవారం) కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఏర్పాట్లు శరావేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలు పాల్గొననున్నారు. క్యాబినెట్ విస్తరణ రెండు విడతలుగా జరగనుంది. బుధవారం మొదటి విడత క్యాబినెట్ విస్తరణ ఉంటుంది. డీకే శివకుమార్‌తో పాటు 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.

**సిద్ధరామయ్య మాస్టర్ ప్లాన్..**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. క్యాబినెట్ విస్తరణ విషయంలో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హైకమాండ్‌కు కీలక సూచనలు చేశారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని ముగ్గురు ఉప ముఖ్యమంత్రులు ఉండాలని స్పష్టం చేశారు. గత రాత్రి మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలాతో జరిగిన మీటింగ్‌లో ఈ విషయాన్ని సిద్ధరామయ్య గట్టిగా చెప్పారు. దళిత వర్గానికి చెందిన జీ పరమేశ్వర, లింగాయత్ వర్గానికి చెందిన ఎంబీ పాటిల్, ముస్లిం వర్గానికి చెందిన జమీర్ అహ్మద్ ఖాన్‌ల పేర్లను హైకమాండ్‌కు సిద్ధూ సిఫార్సు చేశారు. అయితే, ముగ్గురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనను డీకే వ్యతిరేకించినట్లు సమాచారం. తన నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి అవసరం ఏమాత్రం లేదని ఆయన హైకమాండ్‌కు చెప్పినట్టు తెలుస్తోంది.

**క్యాబినెట్‌లో వీరికి అవకాశం..**

మంత్రుల ఎంపిక విషయంలో సిద్ధరామయ్య కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఎంతో నమ్మకంగా పనిచేస్తున్న వారి పేర్లను ఆయన హైకమాండ్‌కు సూచించారని సమాచారం.

# ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీంకోర్టు కొత్త న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులైన సంగతి తెలిసిందే. కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రోజు(మంగళవారం) ఐదుగురు కొత్త న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ శీల్ నాగు, జస్టిస్ శ్రీచంద్రశేఖర్, జస్టిస్ సంజీవ్, జస్టిస్ అరుణ్‌పల్లి, జస్టిస్ వెంకిట సుబ్రమణి జడ్జిలుగా ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా నియమితులైన ఐదుగురు న్యాయమూర్తులతో కలిపి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరింది. సుప్రీంకోర్టులో ప్రస్తుతం జస్టిస్ బీవీ నాగరత్న మాత్రమే మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ మోహన బాధ్యతలు చేపట్టడంతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య రెండుకు చేరింది. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ఉంటూ అదే న్యాయస్థానానికి జడ్జి అయిన వారి సంఖ్య 12కు చేరింది. అయితే, వయసు రీత్యా కొత్త న్యాయమూర్తుల్లో ఎవరూ సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం లేదు.

# బీజేపీకి తమిళనాడు నేత అన్నామలై రాజీనామా

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసు కుంది. మాజీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు తన రాజీనామా లేఖను సమర్పించినట్లు తెలుస్తోంది. పార్టీ తరఫున రాజ్యసభ సభ్యత్వం ఆఫర్ చేసినప్పటికీ ఆయన దానిని తిరస్కరించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో అన్నామలై భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామం తమిళనాడు బీజేపీలో చర్చనీయాంశంగా మారగా, అన్నామలై భవిష్యత్ రాజకీయ అడుగులపై ఆసక్తి నెలకొంది. ఆయన త్వరలోనే సొంత రాజకీయ పార్టీని ప్రకటించే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

# 2028 డిసెంబర్‌లో మళ్లీ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం: కేటీఆర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో అమరవీరులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. అపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల పాలైందని వ్యాఖ్యానించారు. లివింగ్ లెజెండ్ కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వచ్చాక నోరుందని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'ఎత్తిన జెండా దించనని.. జెండా దించితే రాళ్లతో కొట్టిచంపమని అన్న ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. నెత్తురు పారిన చోట సాగు నీళ్లు తీసుకువచ్చింది కేసీఆర్




అని తెలి పారు. లక్షా 65 వేల ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ అని.. అల్పకులు ఏది పడితే అది మాట్లాడతారని మండిపడ్డారు. దేశమంతా కాంగ్రెస్‌ను వదిలించుకు ఒదన్నారు. తెలంగాణను కాంగ్రెస్.. కుక్కలు చింపిన విస్తరిలా చేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులు.. అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితి వచ్చిందన్నారు. కృష్ణా, గోదావరిని గురువుకు గురుదక్షిణగా రేవంత్ ఇస్తున్నారని ఆరోపించారు. 'రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్ వచ్చి చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? సెక్యూరిటీ లేకుండా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బయటికి వస్తారా.? రైతుబంధు లేదు.. కానీ రాహుల్ గాంధీ బంధు టింగ్ టింగ్ అని వెళ్తోంది. తెలంగాణ తల్లి ఒడ్డాణం, కిరీటం ఎత్తుకుపోతున్నారు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదు

- సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం
- తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వం
- విజన్-2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు
- రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..
- ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదని తెలిపారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా తాము ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను సీఎం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా తాము అడుగులు వేస్తున్నామని వెల్లడించారు.

**రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశాం..**

రాష్ట్రంలో 2.36కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం తమకు గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతులకు అప్పు భారాన్ని తగ్గించేందుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు సంక్షేమానికి రూ.1.56లక్షల కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. ఎన్ని ఇబ్బందులున్నా రైతుల నుంచి చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పంట కొనుగోళ్లపై రైతులకు రూ.82వేల కోట్లు కేటాయించామని చెప్పారు. రైతుల నుంచి 10వేల టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

**సాగునీటి పరిస్థితి మారలేదు..**

జొన్న కొనుగోలుకు రూ.1,154కోట్లు చెల్లించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణలో సాగునీటి పరిస్థితి మారలేదని అన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోస్తామని చెప్పారు. తుమ్మిడిహెట్టి నిర్మాణం కోసం మహారాష్ట్రకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తాము ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు దేశానికి ఆదర్శంగా మారారని తెలిపారు. ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.60వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామని వెల్లడించారు. న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అత్యంత పారదర్శకంగా 67వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ఈనెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ప్రజాపాలన: మహేశ్ గౌడ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏళ్ల నిరీక్షణ తర్వాత ఎంతోమంది త్యాగధనుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఆవిర్భావం జరిగిందన్నారు. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్నో ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ సాకారమైందని మహేశ్ గౌడ్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతోందన్నారు. బీజేపీ నాయకులు ప్రజలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. మిగిలిన రెండున్నరేళ్లు తెలంగాణ నిర్మాణానికి పాటు పడదామన్నారు. సీఎం రేవంత్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లి మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ అన్నవారి కుటుంబం బంగారం అయ్యిందని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, పేదవాడి అభ్యున్నతి ధ్యేయంగా ముందుకు వెళతామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తా: కవిత

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాటికి ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావానికి 12 ఏళ్లు పూర్తైనా జయశంకర్ విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ విగ్రహాన్ని.. రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పాటు చేయకపోతే.. తమకు ఈ విగ్రహం అనుమతి ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలి..**

తెలంగాణ ఉద్యమ వీరులకును కవిత స్మరించుకున్నారు. బంజారాహిల్స్ టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమ నాయకుల సేవలను ఈ ప్రభుత్వం స్మరించుకోవాలని సూచించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన నేతలకు గౌరవం ఇవ్వాలని కోరారు.

**అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి..**

అమరవీరుల కుటుంబాలకు జులై 2వ తేదీలోగా న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోతే వంటా-వార్పు కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. అమరవీరుల త్యాగాలను మరవొద్దని ఈ ప్రభుత్వానికి సూచించారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని కవిత పేర్కొన్నారు.

# నువ్వు పిచ్చివాడివి.. నేను లేకపోతే జైలులో ఉండేవాడివి: నెతన్యాహూపై ట్రంప్ ఆగ్రహం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన తాజా సైనిక చర్యల నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య ఉద్రిక్తతలు పెరిగినట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో దాడులను కొనసాగించడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెత న్యాహూతో ఫోన్‌లో ఘాటుగా మాట్లాడినట్లు సమాచారం'నువ్వు పిచ్చివాడివి. నేను లేకపోతే నువ్వు జైలులో ఉండేవాడివి. నేను నిన్ను కాపాడుతున్నా. ప్రస్తుతం అందరూ నిన్ను ద్వేషిస్తున్నారు. నీ చర్యల వల్ల ఇజ్రాయెల్‌పై కూడా వ్యతిరేకత పెరుగుతోంది. అసలు నువ్వు ఏం చేస్తున్నావు' అని నెతన్యాహుపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. హెజ్‌బొల్లాకు చెందిన ఓ సైనిక కమాండర్‌ను హతమార్చేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో అమాయకులైన లెబనీస్ పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలను ఖాళీ చేయాలని అక్కడి ప్రజలను ఇటీవల ఇజ్రాయెల్ హెచ్చరించింది. లెబనాన్‌పై దాడులు చేస్తే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ బెదిరించింది. దీంతో నెతన్యాహుతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఆ తర్వాత హెజ్‌బొల్లా నాయకులతోనూ మాట్లాడారు. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్' ద్వారా ట్రంప్ తెలిపారు.

# సీబీఎస్ఈ చీఫ్‌కు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు..

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ చైర్మన్ రాహుల్ సింగ్‌కు పార్లమెంటరీ స్థాయి సంఘం సమన్లు జారీ చేసింది. క్లాస్ 12 పరీక్షల్లో అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ (రావీ) విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం,పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జూన్ 2న సమావేశం కానుంది. ఈ సమావేశానికి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు సీబీఎస్ఈ చైర్మన్ రాహుల్ సింగ్ హాజరుకావాలని కమిటీ ఆదేశించింది. ఈ సమావేశంలో క్లాస్ 12 బోర్డు పరీక్షల్లో అమలు చేసిన ఓఎస్ఎమ్ విధానం, ఫలితాల అనంతరం విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు, రీ-వెరిఫికేషన్, రీ-ఎవాల్యుయేషన్ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక ఇబ్బందులపై చర్చించనున్నారు.. అలాగే 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం అమలుపై కూడా కమిటీ వివరణ కోరనుంది. జాతీయ విద్యా విధానం (చీజ్రూ 2020)లో భాగంగా సీబీఎస్ఈ ఈ విధానాన్ని అమలు చేస్తుండగా, కొన్ని రాష్ట్రాలు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. విద్యా వ్యవస్థలో పారదర్శకత, విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వర్గాలు తెలిపాయి.



# శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది : ఉప్పల శ్రీనివాస్ గుప్తా



తెలంగాణ ఏర్పాటు కోసం శ్రీకాంతాచారి చేసిన త్యాగం మరువలేనిదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద తెలంగాణ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రసాధన కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో వేలాది మంది యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంతాచారి వంటి అమరవీరులు అందించిన నిలుస్తాయని త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా అన్నారు. అమరుల త్యాగాలను ఎప్పటికీ మరువబోమని, తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సెల్వచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే.. పవన్ కల్యాణ్కు మంత్రి పొన్నం కౌంటర్



తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే అన్నారు. ఈ ప్రాంతం మా తండ్రి, తాతల జాగీరు అని పవన్ మరోసారి తన అహంకారాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. ఇవాళ గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్ తనకు ఏపీలోనే దిక్కులేదని పవన్ స్వయంగా అంగీకరించారన్నారు. తెలుగు రాష్ట్రాలు ప్రాంతాలుగా విడిపోయి ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. తెలంగాణ నవ నిర్మాణంతో పవన్ కల్యాణ్ తెలంగాణలో పీకేదేముందని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణఅ బీఆర్ఎస్ లేదా బీజేపీ ఎవరో ఒకరు ఎంగేజ్ చేసుకున్న ఆర్టిస్ట్ అని, ఆయనకు సరైన స్క్రిప్ట్ ఇవ్వడం లేదన్నారు. సినిమాల్లో ఆర్టిస్టును స్క్రీన్ టెస్ట్ చేసినట్లు తెలంగాణ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ టెస్టు చేస్తున్నారనేది వాస్తవం అన్నారు.

**మమ్మల్ని గెలికితే ఊరుకోం:**

పవన్ కల్యాణ్ తెలంగాణకు రావడానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే గెలికి నవ నిర్మాణం పేరుతో సభపెడుతామంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఆంధ్ర ప్రజలకు ఎప్పుడూ స్వాగితిస్తుందన్నారు. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామన్నారు. పవన్ ఎప్పుడైనా తెలంగాణకు మద్దతు ఇచ్చారా? తెలంగాణ అమరవీరులకు ఏనాడైనా అండగా నిలిచారా అని ప్రశ్నించారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్..

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,**

కొంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ మూడో విడత సన్నద్ధతపై ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల సమీక్ష




తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఫేజ్–3 సన్నద్ధతపై హైదరాబాద్‌లోని బిఆర్కెఆర్ భవన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్ నేతృత్వంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, జిహెచ్ఎమ్సి కమిషనర్ మరియు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారితో పాటు హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు చెందిన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల తాజా పరిస్థితి, ఎన్నికల యంత్రాంగం మోహరింపు, ఓటర్ల మ్యాపింగ్ మరియు ఓటర్ల సహాయార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం అధికారులు అవినాష్ కుమార్, సంజయ్ కుమార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలపై అధికారులకు వివరణాత్మక ప్రెజెంటేషన్లను అందించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ ప్రక్రియలోని ఐదు ముఖ్యమైన దశలైన గణన, ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ, క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణ, నోటీసుల పరిష్కారం మరియు ఓటర్ల జాబితా తుది ప్రచురణ గురించి క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాష్ట్రంలో అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు గాను, సమావేశంలో పాల్గొన్న అధికారులు అడిగిన పలు సందేహాలను, ప్రశ్నలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు నివృత్తి చేశారు.

# పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పర్యటన: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టబోయే రెండు రోజుల సాగునీటి ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన పాలమూరు ప్రాంత సాగునీటి రంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జలసౌధలో సీనియర్ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ పర్యటన సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి వ్యూహాత్మక దిశను నిర్దేశించడమే కాకుండా, వాటి వేగవంతమైన పనుల కోసం నిధుల విడుదలకు మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు సీనియర్ మంత్రులు పాల్గొననున్నారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత సాగునీటి పనుల పురోగతిని సమీక్షించడం, పనుల్లో ఎదురవుతున్న అడ్డంకులను గుర్తించి వాటిని అధిగ మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంపై ఈ పర్యటన ప్రధానంగా దృష్టి సారిస్తుందని మంత్రి తెలిపారు. కరవు పీడిత పాలమూరు ప్రాంతంలోని లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కీలకమైన సాగునీటి ప్రాజెక్టులకు భారీగా నిధులు విడుదల చేయడం, కీలక విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఈ పరిశీలన తర్వాత జరిగే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ సన్నాహక సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో పాటు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా, వర్చువల్ విధానంలో పాల్గొని పర్యటన ప్రణాళికలు, ప్రాజెక్టుల వారీ ప్రజెంటేషన్లు మరియు క్షేత్రస్థాయి తనిఖీల ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో సమగ్ర సమీక్ష జరిపేందుకు వీలుగా అన్ని ప్రాజెక్టుల తాజా నివేదికలను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కోసం రెండు హెలికాప్టర్లను వినియోగించ నున్నట్లు, దీని ద్వారా ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి సాగునీటి మౌలిక సదుపాయాలను, ప్రాజెక్టు స్థలాలను వైమానిక సర్వే ద్వారా విస్తృతంగా పరిశీలిస్తారని తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్, భీమా, నెట్టెంపాడు వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఈ పర్యటనలో ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. ముఖ్యంగా జూన్ 4వ తేదీ సాయంత్రం సోమశిల వద్ద ఒక భారీ సమీక్షా సమావేశాన్ని ప్రతిపాదించారు. అక్కడ సీనియర్ ఇంజనీర్లు వివిధ ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, సవాళ్లు మరియు భవిష్యత్తు కార్యాచరణపై ముఖ్యమంత్రికి వివరాలు అందజేస్తారు. ఈ పర్యటన ద్వారా నిధుల అవసరాలు, ప్రాజెక్టుల పూర్తి గడువులపై అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకునేందుకు వీలవుతుందని, ఇది ప్రాంతీయ సాగునీటి రంగాన్ని మారుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# టోల్‌ఫ్రీ నంబర్లతోనూ యూరియా బుకింగ్!

## యాప్ వినియోగంలో రైతుల ఇబ్బందులు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులకు ఈ మార్పులు ఎంతో ఉపయోగపడనున్నాయి. యూరియా కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి చేసిన తర్వాత రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వంటి అంశాలు కష్టంగా మారాయి. సాంకేతిక సమస్యలు, ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు యూరియా బుకింగ్ చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.రైతుల సౌలభ్యం కోసం "యూరియా యాప్ టెలి సర్వీసెస్" పేరిట రెండు టోల్‌ఫ్రీ నంబర్లను ఏర్పాటు చేయనున్నారు. యాప్‌లో బుకింగ్ చేసుకోలేని రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి యూరియా అవసరాన్ని నమోదు చేసుకోవచ్చు. రైతులు అందించిన వివరాలను అధికారులు నమోదు చేసి యాప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం బుకింగ్ పూర్తైన సమాచారం రైతులకు తిరిగి ఫోన్ ద్వారా తెలియజేస్తారు. దీంతో యాప్ వినియోగం రాని రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బుక్ చేసుకునే అవకాశం పొందుతారు. టోల్‌ఫ్రీ సేవలతో పాటు మీసేవ



కేంద్రాల ద్వారా కూడా యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు విస్తృతంగా ఉండటంతో రైతులు సులభంగా అక్కడికి వెళ్లి తమ అవసరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో డిజిటల్ పరిజ్ఞానం లేని రైతులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉన్న సేవలను మరింత విస్తరించడం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు ఎరువుల నిల్వలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ ముందుగా డీలర్లకు సమాచారం అందించేది. అయితే కొందరు డీలర్లు ఈ సమాచారాన్ని తమకు సన్నిహితులైన వ్యక్తులకు ముందుగానే తెలియజేయడం వల్ల వారు ఇతర రైతుల కంటే ముందుగా బుకింగ్ చేసుకొని యూరియా పొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సాధారణ రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఎరువుల నిల్వల సమాచారం ముందుగా డీలర్లకు మాత్రమే ఇవ్వకుండా, యాప్ ద్వారా రైతులు, డీలర్లకు ఒకేసారి పంపించనుంది. దీంతో అందరికీ సమాన అవకాశాలు లభించడంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. యూరియా బుకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ఈ మార్పులు రైతులకు గణనీయమైన ఊరటనివ్వనున్నాయి. టోల్‌ఫ్రీ నంబర్లు, మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం వల్ల సాంకేతిక ఇబ్బందులు తగ్గనున్నాయి. అదే సమయంలో ఎరువుల నిల్వల సమాచారాన్ని అందరికీ ఒకేసారి పంపించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. రైతులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, యూరియా పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు దోహదపడనున్నాయి.

# ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

## రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,**

: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ!' అంటూ ముగించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పొలం గట్లపై తెగుతున్న బంధాలు



నేటి సమాజంలో మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు క్రమంగా ఆస్తి వివాదాల ముందు బలహీనపడుతున్నాయి. ముఖ్యంగా గజం భూమి కోసం అన్నదమ్ములు, బంధువులు, రక్తసంబంధీకుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు ప్రేమ, ఆప్యాయతలతో నిండిన కుటుంబాలు నేడు కోర్టు కేసులు, పంచాయతీలు, గొడవలతో విడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా తగ్గిపోవడం, స్వార్థపూరిత ఆలో చనలు పెరగడం, ఆస్తిపట్ల అధిక మమకారం వంటి కారణాలు ఈ పరిస్థితికి దారితీస్తున్నాయి. గ్రామాల్లో గెట్ల పంచాయతీలు, పొలాల సరిహద్దుల వివాదాలు, వారసత్వ సమస్యలు అనేక కుటుంబాల ను మానసికంగా, ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. రైతుకు భూమి అంటే ప్రాణం. ఆ భూమిపైనే అతని బతుకు, భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కానీ నేటి సమాజంలో అదే భూమి అనేక కుటుంబాల్లో కలహాలకు, పంచాయతీలకు, చివరికి ప్రాణాలు తీసుకునే స్థాయికి కారణమవుతోంది. ముఖ్యంగా రైతు కుటుంబాల్లో గెట్ల పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య తగాదాలు, రక్త సంబంధీకుల మధ్య ఆస్తి వివాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒకప్పుడు గ్రామాల్లో అన్నదమ్ములు ఒకటే బలం అనే భావన ఉండేది. కుటుంబ సభ్యులు కలిసికట్టుగా వ్యవసాయం చేసేవారు. కానీ ఇప్పుడు గజం భూమి కోసం సైతం కోర్టుల చుట్టూ తిరుగుతూ, ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటూ, ద్వేషంతో జీవిస్తున్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తికోసం పిల్లలు పరస్పరం శత్రువుల్లా మారిపోతున్నారు. చిన్న గెట్టు వివాదం పెద్ద గొడవగా మారుతోంది. తద్వారా పాలోళ్ళు పగోళ్లు అవుతున్నారు. నేటి సమాజంలో మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు క్రమంగా ఆస్తి వివాదాల ముందు బలహీనపడుతున్నాయి. ముఖ్యంగా గజం భూమి కోసం అన్నదమ్ములు, బంధువులు, రక్తసంబంధీకుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు ప్రేమ, ఆప్యాయతలతో నిండిన కుటుంబాలు నేడు కోర్టు కేసులు, పంచాయతీలు, గొడవలతో విడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా తగ్గిపోవడం, స్వార్థపూరిత ఆలోచనలు పెరగడం, ఆస్తిపట్ల అధిక మమకారం వంటి కారణాలు ఈ పరిస్థితికి దారితీస్తున్నాయి. పొలాల సరిహద్దుల వివాదాలు, వారసత్వ సమస్యలు అనేక కుటుంబాలను మానసికంగా, ఆర్థికంగా దెబ్బ తీస్తున్నాయి. పొలంలో ఒక అడుగు భూమి అటు ఇటు అయిందని గ్రామాల్లో కొట్లాటలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల ఈ తగాదాలు ప్రాణాలు తీసుకునే స్థాయికి చేరుతున్నాయి. రక్త సంబంధాలు, మానవత్వం, ప్రేమ అన్నీ మరచిపోయి కోపం, స్వార్థం ముందు నిలబడలేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులకు ప్రధాన కారణం ఆస్తిపట్ల పెరుగుతున్న ఆశ. ప్రతిసారి గెట్లు దున్నడం, గెట్లు చెడగొట్టడం, చుట్టుపక్కల వాళ్ళను పిలిచి రాళ్లు పాతుకుంటే రాళ్లు పీకేయడం, నీళ్ల బాయి లొల్లి, మీటర్లు పీకడం, ఫ్యూజులు పీకడం వంటివి చేయడం వల్ల ప్రతి సంవత్సరం పక్క వారితో లొల్లి, పక్కవారితో పంచాయితీ... అది కాస్త ప్రాణాల మీదికి తెస్తుంది. గజం భూమికి వెయ్యి రూపాయలు కూడా ఉండని పరిస్థితుల్లో, దాని కోసం ఎన్ని లక్షలైనా ఖర్చు పెట్టి కోర్టులలో కేసులు నడుపుతూ ఉంటారు. మానవత్వపు విలువలు మరిచి, గిచ్చి కయ్యం పెట్టుకుంటూ కాటికి దగ్గరవుతున్నారు. కొంతమంది భూమి గ్రామాలలో ఉంటే వారు పని కోసం, వారి జీవనం కోసం పట్టణాలకు వలస వెళ్లి ఏదో పని చేసుకుంటూ జీవితం గడుపుతుంటారు. వారు లేని సమయంలో గేట్లు దున్నడం, రాళ్లు పీకడం చేస్తున్నారు. ఇదేంటని అడిగినటువంటి వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇలా నిరంతరం భూముల కోసం గొడవలు పడుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. భూముల ధరలు పెరగడంతో చిన్న చిన్న భూవివాదాలు కూడా తీవ్రమవుతున్నాయి. గ్రామ పెద్దల మాట వినే పరిస్థితి తగ్గిపోయింది. కోర్టు కేసులు, రాజకీయ జోక్యాలు, ఇతరుల ప్రేరేపణ వల్ల కుటుంబాల మధ్య దూరాలు పెరుగుతున్నాయి. భూమి మనిషికి అవసరం.. కానీ బంధాల కంటే గొప్పది కాదు. డబ్బు, ఆస్తి శాశ్వతం కాదు. కానీ కుటుంబ బంధాలు, అన్నదమ్ముల ప్రేమ జీవితాంతం నిలిచే సంపద. ఒక గజం భూమి కోసం ప్రాణాలు తీసుకోవడం, కుటుంబాలను విడగొట్టుకోవడం సమాజానికి మంచిది కాదు. గిట్టని వారు, ఊరి పెద్ద మనుషులు అన్నదమ్ముల మధ్య, పక్కపక్క భూమి ఉన్న వారి మధ్య, పాలోళ్ల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్న పరిస్థితి ప్రతి చోటా కనిపిస్తూనే ఉంది. దీనికి పులిస్టాప్ పెట్టాలి. వారు ఒకరు ఎదిగితే చూడరు. ఒకరు బాగుపడితే చూడరు. ఒకరు సంపాదిస్తే చూడరు. ఇలా మానసికంగా పక్కవారిపై అసూయతో ఇలా లొల్లిలు పెట్టించి క్షణికానందం పొందుతారు. అలాంటి వారికి దూరం ఉండాలి. భూసారం.. మంటల్లో మాయం ప్రస్తుత తరం యువత కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. పెద్దల సమక్షంలో సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకోవాలి. కోపం కంటే సహనం గొప్పది. కోర్టుల కంటే కుటుంబ పెద్దల తీర్పు విలువైనది. గ్రామాల్లో శాంతి, కుటుంబాల్లో ప్రేమ ఉండాలంటే భూమికంటే బంధాలకు ఎక్కువ విలువ ఇవ్వాలి. భూమి కోసం బంధాలను కోల్పోవద్దు బంధాలు ఉంటేనే జీవితం అందంగా ఉంటుంది అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. బంధాలు భూమి కంటే గొప్పవి అనే భావన ప్రతి ఒక్కరిలో పెరగాలి. సమస్యలను చర్చల ద్వారా, పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలి. ఎందుకంటే గజం భూమి సంపాదించవచ్చు, కానీ కోల్పోయిన బంధాలను తిరిగి సంపాదించడం చాలా కష్టం. అందుకే రైతులు మారాలి.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'ద్యావ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

### ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

### రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

### ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# కోట్ల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ..

## అమరవీరుల ఆశయాలకు వందనం

### రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్









దేవరకొండ,జూన్ 2 (అన్వేషణ నేత్రం ప్రతినిధి) :

వేలాది అమరవీరుల త్యాగఫలం, లక్షలాది ఉద్యమకారుల పోరాట ఫలితం, కోట్లాది ప్రజల ఆకాంక్షల ప్రతిరూపమే తెలంగాణ రాష్ట్రం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఏళ్లపాటు సాగిన ఉద్యమాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల సమ్మెలు, ఉద్యమకారుల అంకితభావం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఎమ్మెల్యే అన్నారు.కోట్లాది తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సోనియా గాంధీకు దేవరకొండ ప్రాంత ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."తెలంగాణ ఉద్యమంలో ప్రతి గ్రామం పోరాడింది.. ప్రతి కుటుంబం త్యాగం చేసింది.. ప్రతి ఉద్యమకారుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. వారి సేవలు, త్యాగాలు చిరస్మరణీయాలు" అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధులకు ఎమ్మెల్యే వినమ్ర నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

### రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శమన్న పున్న కైలాష్ నేత

శాలిగౌరారం/నల్లగొండ,జూన్ 2 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, రహదారులు, సాగునీటి రంగాల్లో విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ










కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నేబోయిన సుధాకర్, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అన్వేషనేత్రం,మిర్యాలగూడ జూన్ 2:

రాష్ట్ర సాధన కోసం తెలంగాణ అమరవీరుల త్యాగం వెలకట్టలేమని తోట సత్తిరెడ్డి అన్నారు.నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపహాడ్ లో గ్రామ శాఖ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ సహకారం అయిందని,కేసీఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాలు సబండ వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా,యూరియా అందక,ధాన్యం సకాలంలో కొనుగోలు చేయక, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.తెలంగాణ ప్రజానీకం ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎలక్షన్ లో ప్రజలు సరైన సమాధానం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చింతకాయల సైదులు యాదవ్,బి.ఆర్.ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు,సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ ఇంతియాజ్ అలీ గారు తన మిత్రుడు షఫీఖ్ గారి కుమార్తె నిఖా వేడుకకు హాజరై, నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు మరియు అల్లాహ్ అనుగ్రహాలతో నిండిపోవాలని ప్రార్థించారు.

# జర్నలిస్టుసమస్యలపైజిల్లాఅధికారులకు వినతిపత్రం అందజేసిన. టియుడబ్ల్యుజె,ఐజెయు,నాయకులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వివిధపత్రికలు చానల్స్.లోపనిచేస్తున్న జర్నలిస్టులకు .అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి. .ప్రతిజర్నలిస్టులకుఇండ్లస్థలం,ఇందిరమ్మఇల్లుమం జూరుచేయాలని .జర్నలిస్టులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి .జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో,కళాశాలలోయాభైశాతం ఫీజు రాయితీ ఐదు.జర్నలిస్టుకుటుంబాలకుప్రైవేటు వైద్యశాలలో రాయితీతో కూడిన వైద్య సౌకర్యం అందించాలి. .అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ పునరుద్ధరించాలి. .జర్నలిస్టు వాహనాలకు పోలీస్ స్టిక్కర్ ఏర్పాటు చేయాలి. .ప్రతి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జె. వెంకటరత్నం,కార్యదర్శి జే.రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర,ఐజెయు,జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణరాష్ట్రఅవతరణదినోత్సవం సందర్భంగాజెండానుఆవిష్కరించిన. ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు .

భద్రాచలంఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గకార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండానుఆవిష్కరించిన స్థానికఎమ్మెల్యేడా,,తెల్లం. వెంకట్రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎమ్మెల్యేగుర్తుకుచేశారు.తెలంగాణ అమరవీరులఆశ యాల ు,ప్రజలఆకాంక్షలకుఅనుగుణంగాప్రజాపాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీసీనియర్.నాయకులు,కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ఇల్లందు మండల లోని పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల సాకారమైన ఈ రోజు, మొదటిసారిగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం చాలా సంతోషం అనిపించిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ , ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్,గ్రామ పెద్దలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.. కళాకారులను సన్మానించి కేటీఆర్



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు.

# ఉస్మానియా వర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు!



తెలంగాణ ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయ (ఓయూ) ఆర్ట్స్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, గర్వంగా జరిగాయి. విశ్వవిద్యాలయ గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురామ్ నేతృత్వంలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంది.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వర్సిటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓయూ వీసి మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని, ఘనమైన వారసత్వాన్ని కాపాడుకోవడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కాబోయే తరాలకు ఈ ఉద్యమ స్ఫూర్తిని అందిస్తూ, వారిని దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా తీర్చిదిద్దడమే వర్సిటీ యొక్క ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ సాధనలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనది. ఆనాటి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందిస్తూ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తాం. ప్రొఫెసర్ కుమార్ మొలుగురామ్, ఓయూ వీసిఈ వేడుకల్లో వర్సిటీ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మేము కోట్ సూట్ వేసుకోకూడదా?..

### విమర్శకులకు సీఎం విజయ్ గట్టి కౌంటర్!

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తిరుచిరాపల్లిలో నిర్వహించిన భారీ కృతజ్ఞత సభలో సి. జోసెఫ్ విజయ్ పాల్గొన్న విషయం తెలిసిందే. అయితే ఈ సభలో విజయ్ తన రాజకీయ ప్రత్యర్థులు, విమర్శకులు తన వస్త్రధారణపై చేస్తున్న వ్యాఖ్యలపై తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇటీవల కాలంలో విజయ్ సాంప్రదాయ వేష్టికి భిన్నంగా బ్లాక్ అండ్ వైట్ కోట్ సూట్ ధరిస్తూ సరికొత్త రాజకీయ శైలిని ప్రదర్శిస్తుండగా, దీనిపై వస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఇటీవల తాను వేసుకుంటున్న సూట్ గురించి చాలా మంది మాట్లాడుతున్నారని, ఎందుకు తాము కోట్ సూట్ వేసుకోకూడదా అని విజయ్ ప్రశ్నించారు. అది కేవలం పెద్ద పదవుల్లో ఉన్న, అధికారంలో ఉన్న కొద్దిమందికే పరిమితమా అని నిలదీస్తూ, అలాంటి నియమమేమీ లేదని స్పష్టం చేశారు. తాను కేవలం నలుపు, తెలుపు రంగులనే ఎంచుకోవడం వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, ఈ రంగులు పారదర్శకతకు, సరళతకు నిదర్శనమని, తన మనసులాగే తన పరిపాలన కూడా అంతే పారదర్శకంగా, స్పష్టంగా ఉంటుందని చెప్పడానికే ఈ రంగులను ఎంచుకున్నానని పేర్కొన్నారు. అలాగే నలుపు రంగు దేనికి ప్రతీక, అది ఎవరిని రిప్రజెంట్ చేస్తుందో తాను ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదని, అది అందరికీ తెలిసిందేనంటూ తమిళనాడులోని సామాజిక న్యాయ, ద్రావిడ ఉద్యమ భావజాల మూలాలను పరోక్షంగా గుర్తుచేశారు. తాను అనవసరంగా ఎక్కువ మాట్లాడే వ్యక్తిని కానని, తన ప్రసంగాలు ఎప్పుడూ 20 నిమిషాల లోపే ఉంటాయని చెప్పారు. నాపై విమర్శలు చేసేవారి గురించి ప్రజలే చూసుకుంటారని, నన్ను మాత్రం కేవలం ప్రజల కోసం పనిచేయడంపైనే దృష్టి పెట్టమని నా శ్రేయోభిలాషులు చెప్పారని విజయ్ అన్నారు.



# రేపు నకిరేకల్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభ

## ప్రతి మండలం, పట్టణం నుంచి భారీగా తరలిరావాలి: జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి





**నల్లగొండ,జూన్ 2 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ఈ నెల 3వ తేదీన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నకిరేకల్‌లో మహాసభ నిర్వహించనున్న ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన అనంతరం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభకు ప్రతి మండలం, ప్రతి పట్టణం నుంచి జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసే ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు, ఇంటి స్థలం, గృహ నిర్మాణ సౌకర్యం, హెల్త్ కార్డు తదితర సంక్షేమ పథకాల సాధన కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా నాయకులతో పాటు నకిరేకల్ నియోజకవర్గ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల యువతకు 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్' యాప్



**నల్లగొండ, జూన్ 2 (అన్వేషణ నేత్రం):**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉపయోగపడేలా రూపొందించిన 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్' యాప్‌ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సోమవారం నల్లగొండలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన సమాచారం, అధ్యయన సామగ్రి, మార్గదర్శకత్వం ఒకే వేదికపై అందించే విధంగా యాప్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించిన ఆయన, ఉద్యోగ నోటిఫికేషన్లు, పోటీ పరీక్షల సమాచారం, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాల్లో ఈ యాప్ సహాయకారిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

జై తెలంగాణా, జై కాంగ్రెస్, జై టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్న, జై కాంగ్రెస్ సేవాదల్.

ఆలేటి మాణిక్యం

కాంగ్రెస్ సేవాదల్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు


# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

## అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 2 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే నాలుగు కోట్ల ప్రజల ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డగా చరిత్రలో నిలిచిందని, సాయుధ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఈ నేల కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తాను మంత్రి పదవిని సైతం త్యజించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్న మంత్రి, నల్లగొండ జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

**జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి**

**మహాలక్ష్మి పథకం**

జిల్లాలో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10.83 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించగా, రూ.508.85 కోట్ల ప్రయోజనం చేకూరిందన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.

**ధాన్య సేకరణలో రాష్ట్రంలోనే అగ్రస్థానం**

2025-26 యాసంగి సీజన్‌లో క్వింటాకు రూ.2,389 మద్దతు ధర చెల్లిస్తూ 459 కొనుగోలు కేంద్రాల ద్వారా 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్లగొండ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 78,650 మంది రైతుల ఖాతాల్లో రూ.1,223.88 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.

**ఇందిరమ్మ ఇండ్లు**

మొదటి విడతలో జిల్లాకు 18,837 గృహాలు మంజూరు కాగా, నిర్మాణంలో ఉన్న ఇళ్ల కోసం ఇప్పటివరకు రూ.275 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 2,067 గృహాలు పూర్తయ్యాయని, రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.



**రైతు సంక్షేమం**

రైతు భరోసా పథకం కింద వానాకాలం, యాసంగి సీజన్లలో రైతుల ఖాతాల్లో వందల కోట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. అలాగే రైతు రుణమాఫీ పథకం ద్వారా జిల్లాలో 2,33,981 మంది రైతులకు రూ.2,004.83 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు పేర్కొన్నారు.

**గృహజ్యోతి పథకం**

జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2,51,117 మంది వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.184.40 కోట్ల సబ్సిడీ భరించిందన్నారు.

**సాగునీటి రంగం**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ పనులకు రూ.54 కోట్లు, ఎంఆర్ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు హై లెవల్ పనులకు రూ.444 కోట్లు, లో లెవల్ పనులకు రూ.52 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు హెడ్ రీచ్ పనుల కోసం రూ.1,800 కోట్లు మంజూరై పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**శాంతిభద్రతలు**

జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి**

తెలంగాణ సంస్కృతి, అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను మంత్రి పరిశీలించారు. విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలంగాణ ఉద్యమ అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

చండూరు మండలం ఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరివి శ్రీదేవి--శివ దంపతులకు ఇందిరమ్మ ఇంటి గృహపత్రాన్ని మంత్రి అందజేశారు. అలాగే మెప్మా ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రూ.6.46 కోట్ల చెక్కును పంపిణీ చేశారు.

డీఆర్‌డీఏ, గృహనిర్మాణ, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమ, రవాణా, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలభవన్ నాగార్జునసాగర్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పోలీస్ సేవ పథకాల లబ్ధిదారులకు మంత్రి సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ త్యాగాలను స్మరించిన పోలీస్ శాఖ

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ-- గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, జూన్ 2 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత ఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవికుమార్, శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా

**నల్లగొండ, జూన్ 2 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ జిల్లాలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత 10 ఏళ్ల



బీఆర్ఎస్ పాలనలో సస్యశ్యామలం చేశామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల కారణంగా రాష్ట్రం నష్టపోతుందన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తుల వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం కేసీఆర్ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం కళ్యాణి శేఖర్ ఆధ్వర్యంలోని "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్" బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, అవి ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. వేడుకల ప్రారంభానికి ముందు గడియారం సెంటర్ వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద నేతలు నివాళులర్పించారు. అలాగే శ్రీకాంతాచారి విగ్రహం మరియు ఎన్‌జీ కాలేజీ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, చెరుకు సుధాకర్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ తెచ్చింది ఆర్ట్స్ కాలేజే

### తెలంగాణ భవన్ కాదు డాక్టర్ పిడమర్తి రవి

### తెలంగాణ తెచ్చింది కెసిఆర్ కాదు విద్యార్థులే

### మూడు తరాల పోరాటానికి ఆర్ట్స్ కాలేజీ వేదిక

### ఆర్ట్స్ కాలేజ్ కి పుష్పాభిషేకం చేసిన పిడమర్తి రవి

ఓయూ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉస్మానియాకు పుష్పాభిషేకం



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారు హాజరయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు ఆర్స్ కాలేజీ ఆవరణంలో ఆర్ట్స్ కాలేజీకి పుష్పాభిషేకం చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్రం తెచ్చింది ఆర్ట్స్ కాలేజ్ మరియు విద్యార్థులు మాత్రమేనని కేసీఆర్ కాదు అని అన్నారు. ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంతో హత్యక రాష్ట్ర ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ ముందుండి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని నడిపించిందని అన్నారు. అలాంటి విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వరాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు పాలకులు వచ్చిన ముందుండి ప్రశ్నించేది ఆర్ట్స్ కాలేజ్ మాత్రమేనని ఈ ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులుగా ఉద్యమకారులుగా ఉన్నవారు ముందు ముందు తెలంగాణ సమాజానికి నాయకత్వం వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నాయకులు ఎం రహీం, దీూఖీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, ఓయూ నాయకులు ఆరె కంటి శ్రీకాంత్,ఎయిఖఎ నాయకులు మీసాల మహేష్, నక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం అజరామరం. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా.. దశాబ్దాల కలను సాకారం చేసి కోట్లాది తెలంగాణ ప్రజల ఆశయం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం..శ్రీమతి సోనియా గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..????.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# కాగజ్‌నగర్ బహిరంగ సభ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగంలో ముఖ్యాంశాలు ..

గడిచిన రెండున్నరేళ్ల ప్రజాపాలనకు, గత పదేళ్ల పాలనకు మధ్య స్పష్టమైన తేడా ప్రజలు చూస్తున్నారు. ఇది మాటల్లో కాదు, పనుల్లో కనిపిస్తున్న మార్పు.
పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్లను మంజూరు చేశాం. ఐటీడీఏ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా ఇళ్లను కేటాయించాం.
ఆనాటి పదేళ్ల దొరల పాలనలోగజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట వంటి ప్రాంతాల్లో తప్ప డబుల్ బెడ్‌రూం ఇళ్లు కనిపించలేదు. మిగతా ప్రాంతాల్లో పేదల గోడు పట్టించుకోలేదు. పేదవాడి సొంతింటి కలను విస్మరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా పాలనలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలో పేదలకు







ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.
ఇళ్ల మంజూరులో ఎలాంటి వివక్ష లేదు. కులం, మతం, పార్టీ అనేది చూడలేదు. పేదవాడు అర్హుడైతే చాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం.
ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి లేదా రెండు విడతలతో ముగిసిపోయే కార్యక్రమం కాదు. రాష్ట్రంలోని ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది.
ఇటీవల ఇందిరమ్మ ఇళ్లపై నేను ప్రతిపక్ష నాయకులకు బహిరంగ సవాల్ విసిరాను. వాస్తవాలపై చర్చకు రావాల్సింది పోయి, వారు సమాధానం చెప్పలేక అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారు.
గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పేదల సొంతింటి కలను సాకా రం చేసే మహత్తర కార్యక్రమంలో భాగస్వామి కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది నాకు దక్కిన గొప్ప అవకాశం.
ఈ బాధ్యతను అప్పగించి, పేదల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో రెండు నెలల్లో అదనంగా 2 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం.
రానున్న కాలంలో గిరిజన తండాలు, గిరిజన గ్రామాల్లో అదనంగా 20 నుంచి 30 వేల ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సూచించారు. నా నియోజకవర్గంలోని ఓ గిరిజన తండాలో ఓ యువకుడు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు ఇంతవరకు పూరగుడిస కారణంగా తనకు పిల్లనివ్వడానికి ఎవరూ రాలేదని ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్నందున పెళ్లి పిల్ల దొరికిందని ఆనందం చెప్పడం వలన నాకు కళ్ళంట నీళ్లు తిరిగాయి . గత పాలకులు పేదలకు ఇల్లు కడితే కమిషన్లు రావని కాలేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్లు దోచుకున్నారు నాటి పాలకులవలే మేము ఇళ్ల పేరిట బొమ్మలు చూపించం. ఈ వేదికపై ఉన్న ప్రతిపక్ష సభ్యులు సైతం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రశంసించారు. నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నందుకు వారికి నా ధన్యవాదాలు.
భవిష్యత్తులో కూడా రెండు, మూడు, నాలుగు విడతలుగా ఈ ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయడం జరుగుతుంది. రెండో విడతగా ప్రతి నియోజకవర్గానికి ఒక యూనిట్ గా రెండు వేల ఇళ్లు మంజూరు చేస్తున్నాము. వీటిలో గతంలో నిర్మాణం ప్రారంభించి మొండి గోడలతో ఆగిపోయిన ఇళ్లకు... గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్భాటంగా ఇచ్చ కాగితాలకే పరిమితమైన గృహలక్ష్మి పథకం ఇళ్లకు. కలిపి ఒక్కో నియోజకవర్గంలో 500 ఇళ్ల చొప్పున నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మేమంతా.. మంత్రులమంతా ఒక ప్రత్యేక సైన్యంగా పేదవాళ్ళకి పథకాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తాం





# రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు









### నిర్మల్ జిల్లా

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా సమికృత కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ౚ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం పోలీసులు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే గారు తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తర్వాత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, రహదారులు, సాగునీటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ మీడియా అకాడమీలో 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవం

తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజల సుదీర్ఘ ఉద్యమానికి ఫలితమని పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణలో స్వేచ్ఛ, ఆత్మాభిమానం ముఖ్యం అన్నారు. మన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందాలన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పదనం అన్నారు. అదే విధంగా పేద ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నారని ప్రజా ప్రభుత్వం సేవలను ఆయన కొనియాడారు. అదే విధంగా మహిళా సాధికారిత కోసం మహిళలచే సూపర్ బజార్లు, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుని మహిళాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. గ్రామీణ, పట్టాణాలలో పని చేస్తున్న కార్మికులకు సమాన వేతనాలను అందేలా చట్టం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో మహానుభావుల త్యాగం ఉన్నదన్నారు. ఈ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు సబ్బండవర్ణాల ప్రజలు పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. అదే విధమైన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ముందుగా జనగణమన గీతాలాపన, అనంతరం తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, సిబ్బంది శ్రీలతాదేవి, ప్రసాద్, నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట





## పంజాబ్ యంగ్ ప్లేయర్లపై
# యువీ ఫైర్!

2026 ఐపీఎల్? నుంచి పంజాబ్ కింగ్స్ అనూహ్య రీతిలో నిష్క్రమించింది. తొలి ఏడు మ్యాచ్?ల్లో ఓటమి ఎరుగని ఆ జట్టు, సెకండ్ హాఫ్?లో ఘోర ప్రదర్శనతో వరుసగా ఆరు మ్యాచ్?ల్లో ఓడింది. ఎట్టకేలకు చివరి లీగ్ మ్యాచ్? నెగ్గినా ప్లేఆఫ్స్? చేరకుండానే ఇంటిబాట పట్టింది. దీంతో ఆ జట్టు వివాదాల్లో నిలిచింది. ప్లేయర్లపై, ఫ్రాంచైజీపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో లీగ్ స్టేజ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పంజాబ్ యువ ఆటగాళ్లపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్?గా మారాయి. జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లను 'చెప్పులతో కొట్టే సమయం వచ్చింది' అని అన్నాడు. ఈ సీజన్?లో పంజాబ్ తమ చివరి మ్యాచ్ లఖ్?నవూతో ఆడింది. ఈ మ్యాచ్? అనంతరం పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ పోస్ట్‌లో హర్?ప్రీత్?కు ఇరువైపులా బౌలర్ అర్షదీప్ సింగ్, ఓపెనింగ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య కూడా కూర్చొని ఉన్నారు.

## పద్మశ్రీ పురస్కారంతో మెరిసిన
# హర్మన్‌ప్రీత్ కౌర్



భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం, మే 25, 2026న పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, దేశ క్రికెట్‌కు ఆమె చేసిన విశేష కృషికి ఈ ఉన్నత గౌరవం దక్కింది. ఆమె నాయకత్వంలోనే గత నవంబర్‌లో భారత మహిళల జట్టు స్వదేశంలో ప్రపంచకప్‌ను గెలిచి చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడానికి క్రీమ్ రంగు సంప్రదాయ దుస్తులలో హాజరైన ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నాయి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు.క్రీడా రంగం నుండి హర్మన్‌ప్రీత్ కౌర్ తో సహా పలువురు ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి; భారత పురుషుల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ లభించినా హాజరు కాలేదు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్; బల్‌దేవ్ సింగ్, భగవాన్‌దాస్ రాయ్‌క్వార్, కె. పంజనీవేల్, ప్రవీణ్ కుమార్, సవితా పునియాకు పద్మశ్రీలను అందించారు.హర్మన్‌ప్రీత్ కౌర్ తన తరం అత్యంత డైనమిక్, ప్రభావవంతమైన క్రికెటర్లలో ఒకరిగా నిలిచారు. ఆమె నాయకత్వ పటిమ భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చింది. గత జనవరిలో ఈ అవార్డుకు ఎంపికైన ఆమె, తన విశేషమైన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.

# సీఎస్కే జట్టులోకి హార్దిక్ పాండ్యా?


ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రదర్శన ఘోరంగా నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈ సీజన్ లీగ్ దశలో నిలకడైన ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కూడా ఓడిపోవడంతో ముంబై జట్టు ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఈ సీజన్ ఓ పీడకలలా సాగింది. ఒకవైపు గాయాలు మరోవైపు పేలవమైన ఫామ్‌తో హార్దిక్ పాండ్యా తీవ్రంగా సతమతమయ్యాడు. ఈ సీజన్ ముగిసిన తర్వాత హార్దిక్‌ను ముంబై జట్టు ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు పంపించబోతోందనే వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హార్దిక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీసింది.హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఇంట్రెస్టింగ్ ఫోటోను పంచుకున్నాడు. ఆ ఫోటోలో ఒక లాప్‌టాప్, ఒక నోట్‌బుక్, ఒక పెన్ , హార్దిక్ మొబైల్ ఫోన్ ఉన్నాయి. అయితే ఈ ఫోటోలో క్రికెట్ అభిమానుల కళ్లు నేరుగా హార్దిక్ మొబైల్ స్క్రీన్‌పై పడ్డాయి. ఆ ఫోన్ డిస్‌ప్లేపై సమయం "07:07" అని చూపిస్తోంది. ఈ నంబర్‌ను చూడటమే ఆలస్యం.. సోషల్ మీడియా యూజర్లు దీనికి టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీతో లింక్ పెట్టడం ప్రారంభించారు. క్రికెట్ ప్రపంచంలో '7' అనే నంబర్ ధోనీ జెర్సీ నంబర్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియా 7 నంబర్ అనగానే 'తలా ఫర్ ఏ రీజన్" ట్రెండ్ ఎంతలా వైరల్ అవుతుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు హార్దిక్ ఫోన్‌లో సరిగ్గా 7 గంటల 7 నిమిషాలు ఉన్నప్పుడు స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడంతో.. ఇదంతా ధోనీ కోసమేనని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. పైగా వచ్చే సీజన్‌లో హార్దిక్ పాండ్యా ముంబైని వీడి, ధోనీ మెంటార్‌గా ఉన్న సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) జట్టులోకి మారబోతున్నాడనే హింట్ ఇవ్వడానికే ఈ పోస్ట్ పెట్టాడంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ చర్చలపై హార్దిక్ కానీ, ముంబై యాజమాన్యం కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. మరోవైపు ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ ఈ సీజన్ వైఫల్యంపై స్పందిస్తూ.. హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. "ప్రస్తుతం జట్టు ప్రదర్శనపై పోస్టుమార్టమ్ చేయడానికి ఇది సరైన సమయం కాదు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది భావోద్వేగాలతో కూడుకున్నది అవుతుంది. ఎక్కడ తప్పు జరిగిందో ప్రశాంతంగా కూర్చుని ఆలోచించడానికి ప్రతి ఒక్కరికీ కొంత సమయం, స్పేస్ కావాలి. అప్పుడే మేనేజ్మెంట్ పరంగా సరైన నిర్ణయాలు తీసుకోగలం.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





## పెద్దిలో స్పోర్ట్స్‌కే ప్రాధాన్యం
# హీరో రామ్‌చరణ్

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని విడుదల దగ్గర పడుతుండడంతో సోషల్ మీడియాలో రోజుకో వార్త వైరల్ అవుతోంది. 'జగదేకవీరుడు అతిలోకసుందరి'లోని సూపర్ హిట్ సాంగ్ 'అబ్బనీ తియ్యనీ దెబ్బ'ను ఇందులో రీక్రియేట్ చేశారని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ దీనిపై స్పందించారు. మీరు కొన్ని విషయాలు బిగ్‌స్క్రీన్ మీద చూసి తెలుసుకోవాలి. మేం ఆ పాటను రీక్రియేట్ చేయలేదు. కథకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. అలాంటివి అన్నీ యాడ్ చేస్తే ఇది మరీ కమర్షియల్ సినిమా అవుతుంది. అది ఐకానిక్ సాంగ్' అని చరణ్ అన్నారు. ఇక 'పెద్ది' గురించి మాట్లాడుతూ.. 'క్రీడలపై పూర్తి ఫోకస్‌తో ఉంటూ వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే వాళ్లు దీన్ని కచ్చితంగా చూడాలి. థియేటర్ నుంచి భావోద్వేగంతో బయటకు వస్తారు. వీక్ మైండ్ ఉన్నవాళ్లు కూడా చాలా స్ట్రాంగా ఆలోచించడం ప్రారంభిస్తారు. జీవితంలో అత్యంత కష్టమైన సమయాలను ఎలా ఎదుర్కోవాలో అనేదానిపై స్పష్టమైన ఆలోచన వస్తుంది.

## శరవేగంగా ప్రభాస్
# స్పిరిట్ షూటింగ్
### నగరంలోని విమల్ థియేటర్ వద్ద కొంత షూట్ కోసం యత్నాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434